

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 26 నవంబర్ 2025 | 7 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి






# స్థానిక పోరుకు మోగిన నగారా

సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళ వారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివరాలను వెల్లడించారు.సర్పంచ్ ఎన్నికలు మూడు దశల్లో జరగనున్నాయి. తెలంగాణలో గ్రామీణ అభివృద్ధి, స్థానిక పాలనలో కీలకమైన స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడింది. మూడు దశల్లో జరిగే సర్పంచ్ ఎన్నికలు గ్రామస్థాయి ప్రజాస్వామ్యానికి దర్పణంగా నిలుస్తాయి.ఈ ఎన్నికల్లో గెలిచే నాయకులు కేవలం రాజకీయ స్థాయిలో కాకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించడంలోనూ ముందుండాల్సిన అవసరం ఉంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ముఖ్యంగా మహిళలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రకారం అవకాశం లభించడంతో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుంది.గ్రామీణ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించే వేదికగా నిలిచే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది.

**గ్రామ పంచాయతీ ఎన్నికలు- తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: నవంబర్ 27
స్వీకరణకు చివరి తేదీ: నవంబర్ 29
పరిశీలన:నవంబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 03
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ- నవంబర్ 30
చివరి తేదీ: డిసెంబర్ 02
పరిశీలన:డిసెంబర్ 03
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 06
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 14

**గ్రామ పంచాయతీ ఎన్నికలు-మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ- డిసెంబర్ 03
చివరి తేదీ: డిసెంబర్ 05
పరిశీలన: డిసెంబర్ 06
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 09
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 17

- స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఈసీ.
- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు.
- 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు.
- డిసెంబర్ 11,14,17 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు.
- పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు.

## వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి

- ప్రభుత్వ వ్యవసాయ సలహా దారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి

సూర్య, బాన్సువాడరూరల్

2లో




## నగల కోసం మహిళా దారుణ హత్య...



సూర్య- నవీపేట్


నగల కోసం మహిళను దారుణంగా హత్య చేసిన ఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో గల మల్కాపూర్ గ్రామంలో చోటు చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. పోలీస్ స్టేషన్ పరిధిలో గల మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆకుల అనంత (29) వివాహం అయిన తర్వాత భర్తతో వేరుపడి తన తల్లి ఒడ్డెమ్మతో కలిసి మల్కాపూర్ గ్రామంలో నివసిస్తుండగా గత కొద్ది రోజులుగా మోస్రా గ్రామానికి చెందిన మామ వరసైన పాండవుల సాగర్ (27) కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇల్లు నిర్మించుకోవడానికి (మిగతా 2లో)

## కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

సూర్య- బిక్కనూర్

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని స్థానిక ఎస్పీ గార్డెన్ లో మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇందిరమ్మ చీరలను టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌తో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలకు 304 కోట్ల వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందజేస్తుందని, ఇందులో భాగంగా నియోజకవర్గానికి 3 కోట్ల 25 లక్షల వడ్డీ లేని రుణాలను (మిగతా 2లో)





# గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి మంగళ వారం డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత



వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలిం చాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు.బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు. ఇదిలాఉండగా, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడానికి ముందు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బోధన్ ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎంపిడిఓ కిషోర్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రిటైర్డ్ డిఫెన్స్ అకాడమీ ఉద్యోగి బి.ఎన్.దాస్ మృతి

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన బ్రమ్మదండి బి.ఎన్.దాస్ (80) (డిఫెన్స్ అకాడమీ) రిటైర్డ్ ఉద్యోగస్తులు అనారోగ్యంతో బాధపడుతు మంగళవారం రోజు ఉదయం కన్నుమూశారు. ఆయన మృతికి పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. అకాడమీలో చేసిన సేవలను కొనియాడారు. ఆయన మృతితో మండల కేంద్రంలో విషాధచాయలు అలుముకున్నాయి.మంగళవారం రోజు అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న పార్టీని ఓడించండి...

### - సిపిఎం డిమాండ్

**సూర్య- నవీపేట్**

తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకున్న భారతీయ జనతా పార్టీని ఓడించాలని మంగళవారం సిపిఎం మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గల సుందరయ్య కాలనీలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. 42 శాతం బీసీ రిజర్వేషన్ అడ్డుకొని బీసీలకు అన్యాయం చేసిన భారతీయ జనతా పార్టీని స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బీసీ రిజర్వేషన్ పై మోడీ స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీలు రాజకీయంగా ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంలో బండి సంజయ్ కీలక పాత్ర పోషిస్తున్నారు కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ సింగ్, షేక్ మహబూబ్, వసంత్, సావిత్రి, రమాదేవి, షమీం, సాయన్న, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో మహిళా సంఘ భవనంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలకు స్థానిక నాయకులు అధికారులు కలిసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి సరళ, గ్రామపంచాయతీ కార్యదర్శి సమత ,జిపిఓ సుధాకర్, వివో మౌనిక, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్, రాజేశ్వర్, సంటి ప్రవీణ్, కారోబర్ సంజీవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాజమణి, ఆశ వర్కర్ చిన్నరాజు, మహిళలు ఇట్టి కార్యక్రమంలో ఉన్నారు.

## 35 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**సూర్య కమ్మర్‌పల్లి**



మండల కేంద్రంలో ఈజీఎస్ నిధులతో 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఏఎంసీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో ఎంఆర్సీ ఆఫీస్ రోడ్డుకు రూ.10 లక్షలు, ఉప్లూర్ రోడ్డు నుండి గౌడ సంఘం రోడ్డుకు రూ.10 లక్షలు,మినీ స్టేడియం రోడ్డుకు రూ.5 లక్షలు, స్మశానం రోడ్డుకు రూ. 5 లక్షలు గొల్లపేట కాలనీ లో రూ.5 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజక వర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్లూరి గణేష్, సింగిరెడ్డి శేఖర్, కౌడ శైలేందర్, వేములవాడ జగదీష్, అల్గోట్ రంజిత్,దులూర్ కిషన్, సంపంగి నాగరాజు, పడాల గంగాధర్,ఎడ్ల దీపక్, నల్ల సాయి కుమార్, శివసారం నరేష్, సుంకరి గంగాధర్, ముత్యాల చంద్రకాంత్ రెడ్డి, పాలెపు చిన్న గంగారాం, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీలేని రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి.

**సూర్య బాన్సువాడరూరల్.**

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధి కార్యక్రమాలను మరింత బలోపేతంచేసేందు కు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల రాయితీ పంపిణీ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 3465 మహిళా సంఘాలకు మొత్తం రూ. 3.60 కోట్లు వడ్డీలేని రుణ రాయితీ చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజ్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, నాయకులు ఎర్వల కృష్ణారెడ్డి, జంగం గంగాధర్, ఎజాజ్, గౌస్ పాషా, దావుద్, ఐకేపీ ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## నగల కోసం మహిళా దారుణ హత్య..

(మొదటి పేజి తరువాయి)

డబ్బులు కావాలని పలుమార్లు అనంత, ఒడ్డెమ్మను అడిగిన కానీ డబ్బులు ఇవ్వకపోవడంతో సోమవారం సాయంత్రం ఒడ్డెమ్మ ఇంట్లో అనంత ఒంటరిగా ఉండడానికి గమనించిన పాండవుల సాగర్ ఆమె ఒంటిపై ఉన్న నగల కోసం గొంతు నుమిలి దారుణంగా హత్య చేసి నగలను తీసుకొని పారిపోయాడు. విషయం తెలుసుకున్న అనంత తల్లి అయినా ఒడ్డెమ్మ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను అందజేసిందని, మూడో విడత ప్రతి నియోజకవర్గంలో అందించడం జరుగుతుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఇండ్ల నిర్మాణాలకు కూడా మహిళా సంఘాల ఆధ్వర్యంలో రుణాలను అందించడం జరిగిందన్నారు.మహిళలను వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు,దృఢ సంకల్పంతో ఉన్నామన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయంగా తమ కుటుంబాలను నిలదొకుకొని చింతలేని కుటుంబంగా చేయాలని ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత కరెంట్, సబ్సిడీ గ్యాస్, ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిఆర్డిఎ పిడి సురేందర్, అదనపు పీడీ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి మహమ్మద్ ఇలియాస్, ఆలయ కమిటీ చైర్మన్ లింబాద్రి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, ఎన్నారై సెల్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రేఖ సుదర్శన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, ఐకెపి ఎపిఎం సాయిలు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా సమైక్య సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య కమ్మర్‌పల్లి**



మండలంలోని చౌట్ పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం ఫైనాన్సియల్ లీటరసీ (ఆర్థిక సాధికారత ) అనే అంశం పైన ఎస్బిఐ మేనేజర్ చౌట్ పల్లి, ఇన్సూరెన్స్ అనే అంశం పైన ఒరియంటల్ ఇన్సూరెన్స్ ఆఫీసర్ మహేందర్ మెట్ పల్లి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్కూల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆటలు ఆడించి బహుమతులు, స్నాక్స్ అందించినట్లు మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల దశల వివరాలు

సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి




## గ్రామ పంచాయతీ ఎన్నికలు

### తొలి విడత

నామినేషన్ల స్వీకరణ: నవంబర్ 27
స్వీకరణకు చివరి తేదీ: నవంబర్ 29
పరిశీలన:నవంబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 03
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 11

### రెండో విడత

నామినేషన్ల స్వీకరణ- నవంబర్ 30
చివరి తేదీ: డిసెంబర్ 02
పరిశీలన:డిసెంబర్ 03
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 06
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 14

### మూడో విడత

నామినేషన్ల స్వీకరణ- డిసెంబర్ 03
చివరి తేదీ: డిసెంబర్ 05
పరిశీలన: డిసెంబర్ 06
నామినేషన్ల ఉపసంహరణ- డిసెంబర్ 09
ఎన్నికల తేదీ, ఫలితాలు- డిసెంబర్ 17

### నిజామాబాద్ జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు జరిగే మండలాలు

**మొదటి దశలో**
బోధన్
చందూర్
కోటగిరి
మోస్రాజి
పోతంగల్
రేన్జల్
రుద్రూర్
సలోరా
వామిజి
ఎదపల్లి
నవీపేట్

**రెండవ దశలో**
ధర్పల్లి
దిచ్పల్లి
ఇంధల్వాయి
మాక్లూర్
ముగ్పల్
నిజామాబాద్
సిర్కొండ
జక్రంపల్ల

**మూడవ దశలో**
అలూర్
ఆర్మూర్
బల్కొండ
భీమ్గల్
డొంకేశ్వర్
కమ్మరపల్లి
మెందోరా
మోర్తడ్
ముప్కల్
నందిపేట్
వెల్పూర్
ఎర్గట్ల

### కామారెడ్డి జిల్లా సర్పంచ్ ఎన్నికలు జరిగే మండలాలు

**మొదటి దశలో**
భీక్నూర్
బిబీపేట్
డోమకోండ
కామారెడ్డి
మాచారెడ్డి
పాళ్వంచ
రాజంపేట్
రామారెడ్డి
సాధాశివనగర్
తాడ్వాయ

**రెండవ దశలో**
లింగంపేట్
నాగిరెడ్డిపేట్
గంధారి
యెల్లారెడ్డి
మహమ్మద్ నగర్
నిజాంసాగర్
పొట్లం

**మూడవ దశలో**
బిచ్కుందా
దోంగ్లీ
జుక్కల్
మద్నూర్
పెద్ద కోడప్గల్
బాన్సువాడ
బిర్కూర్
నస్రుల్లాబాద్

## అన్ని శాఖల సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణ చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహణ జిల్లా కలెక్టర్ %ు% జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో మంగళవారం మినీ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిఎంసి సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్ అడిషనల్ ఎస్పీ డివిఎంసి అధికారి, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే ను విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ కేసులను త్వరితగతిన పరీక్షించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ లకు



సంబంధించిన ప్రభుత్వ పథకాలపై ప్రచారం అవగాహన కార్యక్రమాలను పెంచాలని డివిఎంసి సభ్యులకు సూచించారు. అనంతరం మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల ప్రభావం చూపకుండా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో యువత, విద్యార్థులు మదకద్రవ్యాల బారిన పడకుండా ఎక్సైజ్, పోలీస్, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హై స్కూల్, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్ బృందాలు చురుగ్గా పనిచేయాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా లోని అటవీ ప్రాంతాలలో గంజాయి మొక్కలు పండించకుండా అవగాహన కల్పించాలని , అలాగే అధికారులు నిఘా ఉంచాలని, జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా జరుగకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ దాడులను నిర్వహిస్తున్నామని, జిల్లా సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా ఉంచి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమిష్టి కృషి చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పి. వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితర పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం...

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి.

నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా హింసా దినోత్సవం కార్యక్రమం సఖీ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో గృహహింస, వరకట్న వేధింపుల కేసులు కాస్త వరకు తగ్గుముఖం పట్టినప్పటికీ సైబర్ నేరగాళ్ల వేధింపుల బారిన మహిళలు, పురుషులు ఎక్కువగా బాధపడుతున్నారని ప్రముఖ వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. అనవసర యాప్ ల వాడకం వ్యక్తిగత సమాచారాన్ని మొబైల్ లో ఉంచడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఎవరికి వారు



ఇబ్బందులు పడకుండా ఉండడం వారి చేతుల్లోనే ఉంటుందని మహిళా హింస వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్. కిరణ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్: బి.రాజశ్రీ,స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య మరియు మహిళా కమిషన్ సభ్యురాలు సూదాం లక్ష్మి లు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఎక్కువగా మహిళలు శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి రసూల్.బి అధ్యక్షత వహించగా,శ్రీలత, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ రేఖ సఖి వన్ స్టాప్ సెంటర్,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ భానుప్రియ పాల్గొని ప్రసంగించారు. ముందు సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటేశ్వరరావు మరియు సిఐ శ్రీనివాసరావు సైబర్ క్రైమ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులు మరియు స్నేహ సొసైటీ దివ్యాంగులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పాలనలో మహిళా అభ్యుదయం..

### - డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళా రంగంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తుందని అన్ని రంగాల్లో అభ్యుదయం సాధిస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ మండలం పాల్ద గ్రామంలో 24 , మోపాల్ మండలం న్యాల్కల్ గ్రామంలో 39 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి పంపిణీ చేశారు. గుండారం గ్రామంలో రూరల్ నియోజకవర్గానికి 550 మహిళా సంఘాలకు సంబంధించి రూ. 6కోట్ల 80 లక్షల రుణమాఫీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని, చిరు వ్యాపారలకే పరిమితం కాకుండ పెద్ద పెద్ద వ్యాపారాలు చేసుకునేందుకు చేయూత అందిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని భూపతిరెడ్డి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తును అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, అడిగిన వారందరికీ రేషన్ కార్డులను సైతం మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి జై కొడుతున్నారని, దీంతో ఓర్వలేని టిఆర్ఎస్ బిజెపి నాయకులు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే గడిచిందని రాబోయే మూడు సంవత్సరాల్లో మిగతా హామీలను సైతం పూర్తి చేసి ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని భరోసా ఇచ్చారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి అండగా నిలవాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని భూపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, నాయకులు శ్రీధర్, జనార్ధన్, సతీష్, రాజేష్ శర్మ, గంగా ప్రసాద్, భోజన్న గంగాధర్, కిరణ్ రావు, ఒడ్డెన్న,శ్రీధర్, ఉమ్మాజీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుల ఐక్యతతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది రాజ్యసభ సభ్యులు మోకారియా రాంబాయి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారతీయుల ఐక్యతతోనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది - రాజ్యసభ సభ్యులు మొకారియా రాంబాయి మతాలు, రాష్ట్రాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా భారతీయులందరం ఒకే కుటుంబం అనే భావించే ఐకమత్యంతోనే భారతదేశ అభివృద్ధి మరియు భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని గుజరాత్ రాష్ట్ర రాజ్యసభ సభ్యులు మొకారియా రామ్ భాయ్ గారు వ్యాఖ్యానించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యత మార్చ్ కార్యక్రమాల్లో భాగంగా కామారెడ్డి నగరంలో నిర్వహించిన ఐక్యత పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విభిన్న రాజ్యాలుగా విడిపోయి ఉన్న భారతదేశాన్ని ఒక్కటిగా చేసి భారతదేశానికి ఒక మహెూన్నతమైన రూపాన్ని ఇచ్చిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతం నిజాం యొక్క అరాచకాలలో నలిగిపోతున్న సమయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆనాటి హెూం మంత్రిగా ఆపరేషన్ పోలో నిర్వహించి మన ప్రాంతానికి స్వాతంత్రాన్ని ప్రసాదించాలని అంతేకాకుండా భారత దేశంలో తెలంగాణ ప్రాంతాన్ని విలీనం చేసి శాశ్వతమైన స్వతంత్రాన్ని కల్పించాడని గుర్తు చేశారు. భారతదేశం ఎన్నో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని ఈరోజు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించడంలో ఆనాటి మహనీయుల పాత్ర




ప్రశంసనీయమైనదని అదే ఆదర్శాన్ని నేటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు కొనసాగిస్తున్నారని కొనియాడారు. వసుదైక కుటుంబం అనే భావనతో భారతీయులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరూ బాగుండాలని కోరుకుంటారని ఇలాంటి గొప్ప మనస్తత్వం కేవలం భారతీయులలో తప్ప ఇంకెక్కడా కనిపించదని అందుకే భారతీయులుగా పుట్టిన మనమందరం గర్వించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమం యొక్క స్వాగతం ఉపన్యాసం చేసిన జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత అని ఆ యొక్క మూలాలను మనం ఎన్నటికీ మర్చిపోకుండా సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క స్పూర్తితో ఎప్పటికీ ఐకమత్యాన్ని ప్రదర్శించాలని, భాషలు ప్రాంతాలు ఎక్కువ తక్కువ బేధాలు వంటివి లేకుండా భారతీయులందరం ఒకటే అనే భావనను మనందరిలో నిర్మించడం కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ ఐక్యత పాదయాత్రలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (L.B) శ్రీ. మధు మోహన్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో మరియు సాధించిన స్వాతంత్రాన్ని నిలుపుకునే క్రమంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పాత్ర అనిర్వచనీయమైనదని పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు కామారెడ్డి నగరంలోని జీవదాన్ హాస్పిటల్ వద్ద గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభమైన ఈ ఐక్యత పాదయాత్ర నిజాంసాగర్ చౌరస్తా, న్యూ బస్టాండ్, శ్రీ సరస్వతీ శిశు మందిర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిదుగా ఇందిరాగాంధీ స్టేడియం వద్దకు చేరుకుంది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులు మరియు నగర ప్రజల చేత ఐక్యత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు చేత గుని ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ నినాదాలు చేస్తూ జరిగిన మార్చి ఎంతో ఉత్సాహాన్ని మరియు దేశభక్తిని కలిగించింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మున్సిపల్ కమిషనర్.రాజేందర్ రెడ్డి, మండల రెవెన్యూ అధికారి (MRO)జనార్దన్ , జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, కామారెడ్డి టౌన్ (SHO) రాజారామ్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి , వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఇతర జిల్లా అధికారులు, రాజకీయ ప్రముఖులు ,పెద్ద సంఖ్యలో యువతీ ,యువకులు, కళాశాల/పాటశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో 1994 95 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పదవ తరగతి పూర్తయి 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమాన్ని మోతాడి రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. అప్పుడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు రామోజీరావు, మగ్గిడి శంకర్, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ, లు హాజరయ్యారు .విరికి విద్యార్థులంతా కలిసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. నాడు ఉన్నటు వంటి పాఠశాల పరిస్థితులు ఉపాధ్యాయులతో వారికి నా అనుబంధం విద్యార్థులు వాళ్ళ మధ్య ఉన్నటువంటి ఆప్యాయత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి జెట్టి మల్లేష్ పాఠశాల అభివృద్ధి కోసం మూడు లక్షల సహాయాన్ని ప్రస్తావించి ఉపాధ్యాయులు శివాజీ ఆయనను అభినందించారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ ఇసుక స్థావరాలపై దాడి

**సూర్య మాక్లూర్**



మండల పరిధిలోని ఫిల్టర్ ఇసుక స్థావ రాలపై మాక్లూర్ తహసీల్దార్ ఆకుల శేఖర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పిల్టర్ ఇసుక స్థావరాల అడ్డాలను గుర్తించి సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తహసీల్దార్ ఆకుల శేఖర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అక్రమ దందాలకు పాల్పడే మాఫియాపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ షఫీ,ఏఎస్ఐ మహేందర్,పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో అద్భుత ఘట్టం

### - రామాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య- నవీపేట్**



శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యలో అద్భుత ఘట్టం మంగళవారం ఆవిష్కృతమైంది. రామభక్తులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అయోధ్య రామాలయ ధ్వజరోహణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. రామ జన్మభూమి ఆలయ శిఖరం పై ప్రధాని నరేంద్ర మోడీ భగవా జెండాను ఎగరవేయడంతో. మండల కేంద్రంలో గల రామాలయంలో స్థానిక రామ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి హిందూ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి అరవింద్ రెడ్డి మాట్లాడుతూ. ఈ ధ్వజరోహణ కార్యక్రమం హిందూ సమాజ ఆధ్యాత్మిక చైతన్యానికి నిర్వచనం అని అన్నారు. 5 వందల సంవత్సరాల సంఘర్షణ ఫలితంగా నిర్మాణం చేసుకున్న రామాలయం పై భగవధ్వజాన్ని ఎగురవేయడం హిందూ చైతన్యానికి నిర్వచనం అని అన్నారు. ప్రధాని మోదీ ఆవిష్కరించిన 10 అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవు ఉన్న ఈ త్రిభుజాకార భగవా జెండా మీద సూర్యుడు, ఓం, కోవిదార వృక్షం చిత్రాలు ఉంటాయని ఇది రాముడి తేజస్సు, వీరత్వాన్ని చూసిందని అన్నారు. పూజలు నిర్వహించిన వారిలో తమ్మల కృష్ణ, మంత్రి రాజేందర్ గౌడ్, బాదావత్ గణేష్, బుడ్డ సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, భాను, రాము, పునాది నవీన్, మోర్తా గోపాల్, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన నీరడి సంజీవ్ అనారోగ్య రీత్యా చికిత్స తీసుకున్నాందున ఆయనకు 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును డిసిసిబి చైర్మన్ కుంటా రమేష్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, సహకార సంఘం డైరెక్టర్ రాజేందర్, బీసీ సెల్ అధ్యక్షులు రమణ ,జిల్లా జనరల్ సెక్రటరీ భూమా రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీ బచావో లంబాడా హటావో

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం అధ్యక్షులు గాండ్ల రాంచందర్ అధ్యక్షుతన ఏర్పాటు చేసిన బాల్కొండ నియోజకవర్గ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో నాయకపోడ్ కులస్తులకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా జరుగుతున్న అన్యాయం గురించి చర్చించి లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సేవ సంఘం ప్రధాన కార్యదర్శి గంగసాయన్న, ఉద్యోగ సంఘం అధ్యక్షులు పుట్ట రాజేశ్వర్, కార్యనిర్వక అధ్యక్షులు లోలం గంగాధర్, కార్యవర్గ సభ్యులు కంచు సతీష్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శివశంకర్, బాల్కొండ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు

### - కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ప్రజల ఆదరణ

**రాజంపేట సూర్య**



రాజంపేట గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేయడం మంగళవారం జరిగింది. గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్ల వద్ద ఈ కార్యక్రమాన్ని పల్లెస్థాయి నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలను ప్రోత్సహించే అనేక పథకాలు అమలు చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో పాటు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత సబ్సిడీలు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని చెప్పారు. ప్రతి అర్హ కుటుంబానికీ ఇందిరమ్మ చీరలు కూడా ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మవద్దని సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## ప్రమాదవశాత్తు ఒకరు మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన వేముల రాజశేఖర్ ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజశేఖర్ తన బంధువుల ఇంటికి వెళ్లగా ఆ గ్రామం పక్కనే ఉన్న కాలువలో ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని తెలిపారు. శేఖర్ కు భార్య కుమారుడు ఉన్నారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు తీవ్రంగా రోదించారు. కూలి పని చేసుకుని రోజువారి జీవితం గడిపే రాజశేఖర్ లేకపోవడంతో కుటుంబం రోడ్డున పడింది . రాజశేఖర్ స్వస్థలం పోచంపల్లిలో అంత్యక్రియలను పూర్తి చేశారు. ఆయన మృతి పట్ల గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## చీరల పంపిణీ కార్యక్రమం పై క్షేత్రస్థాయి పరిశీలన

**సూర్య వేల్పూర్**



ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు పంపిణీ చేస్తున్న చీరల కార్యక్రమాన్ని ఏపీఎం బత్తుల మాణిక్యం క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డి ఆర్ డి ఓ, ఆదేశాల మేరకు మండలంలో జరుగుతున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని కోమనుపల్లి కుకునూరు అంక్సాపూరు పడగలు గ్రామాలలో సందర్శించి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల నుండి రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు ప్రభుత్వం సరఫరా చేసిన చీరను అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు భూలక్ష్మి ,స్వరూప మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శన

**– పోలీస్ కళా బృందం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాల పై అవగాహన సత్ఫలితాలిస్తున్న అవగాహన కార్యక్రమాలు**

**-జిల్లా ఎస్పీ, రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో అత్యంత పురాతన కాలం నుండి కళా ప్రదర్శనలు ప్రజలను చైతన్యపరచడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనం అన్న విషయం అందరికీ తెలిసినదే. ఈ నేపథ్యంతో, జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ప్రస్తుత సమాజంలో ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాల్సిన అంశాలను గుర్తించి కామారెడ్డి జిల్లా పోలీసుల కళా బృందం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.జిల్లాలోని 23 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎక్కువ జనాభా గల మరియు అవగాహన అత్యవసరమైన గ్రామాలను సంబంధిత ఎస్సై ఎస్హెచ్ఓ లు ముందుగానే గుర్తిస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాలు, స్కూలులు, కళాశాలలలో షీ టీమ్ అవగాహన, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, మూఢనమ్మకాల నివారణ, ఎస్సీ/ఎస్టీ చట్టాలు, రైతు ఆత్మహత్యలు, ఏటీఎం జాగ్రత్తలు వంటి






ప్రజలకు అత్యంత కీలకమైన అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించే ముందు, కళా బృందం సభ్యులు ముందుగా గ్రామ పెద్దలతో సమన్వయం చేసుకుని, గ్రామస్తులలో కలిసిపోతూ వారిలో ఒకరిగా పరిచయం ఏర్పరచుకుంటారు. తమ కళా నైపుణ్యాలైన ఆటలు-పాటలు, ప్రాంతీయ భాష%-%యాస ద్వారా ప్రజల హృదయాలను తాకే విధంగా లోతైన అవగాహన అందిస్తున్నారు. ఈ ప్రజానికానికి చేరువైన పద్ధతి గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున సానుకూల మార్పు తీసుకువస్తోంది.ఇప్పటి వరకు కళా బృందం 200కు పైగా గ్రామాలు మరియు విద్యాసంస్థల్లో కార్యక్రమాలు నిర్వహించి, వేలాది మంది ప్రజలకు వివిధ సామాజిక సమస్యలపై అవగాహన కల్పించింది. ఈ విస్తృత చర్యల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో గణనీయమైన మార్పు కనిపించడం పోలీసు శాఖకు ఒక ముఖ్య విజయమని ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.రైతులు, ప్రజలు మోసపోవడం వల్ల ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితులు రాకుండా, ముందస్తు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో కళా బృందం స్పష్టంగా తెలియజేస్తోంది. కష్టాలు వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కొని, సరైన సహాయం తీసుకొని విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చనే బలమైన సందేశాన్ని ప్రజల్లో నింపుతోంది.అలాగే, మూఢ నమ్మకాల పేరుతో జరుగుతున్న మోసాలను నాటికలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, షార్ట్ ఫిల్మ్ ద్వారా చేసి చూపుతూ ప్రజల్లో చైతన్యం పెంచుతోంది. ఈ ప్రయత్నాల ప్రభావంతో జిల్లాలో ఇప్పటివరకు ఇటువంటి కేసులు నమోదు కాకపోవడం సంతోషకరమని ఎస్పీ గారు పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటు, ఎస్సీ/ఎస్టీ చట్టాలు, అక్రమ స్కీమ్లు, ఏటీఎం జాగ్రత్తలు, సైబర్ భద్రత వంటి ముఖ్య అంశాలపై కూడా కళా బృందం నిరంతర అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో హెడ్ కానిస్టేబుల్ ఆర్. తిరుపతి, ప్రభాకర్, సాయిలు, శేషరావు తదితరులు బాధ్యతగా పనిచేస్తున్నారని ఎస్పీ అభినందించారు.జిల్లా పోలీసుల కళా బృందం ప్రజలకు మరింత చేరువై, సామాజిక సమస్యలపై అవగాహనను విస్తారంగా కొనసాగించాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సూచించారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**- పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్**

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు అందరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని బాన్సువాడ సీఐ తుల శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రధాన రహదారి వెంట ఉన్న వ్యాపార సముదాయాలను సందర్శించి, వ్యాపార యజమానులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రోడ్డు మీదకు దుకాణాలను విస్తరించడం వల్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ఇలాంటి చర్యలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రోడ్డు ఆక్రమణలు ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న ందున యజమానులు వెంటనే వాటిని తొలగించాలని సూచించారు. ప్రజల సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరించాలని సీఐ కోరారు. పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## ఆర్థిక సహాయం అందించండి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన వేముల రాజశేఖర్ తన బంధువుల ఇంటికి వెళ్లి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో ఆయనకు స్వగ్రామం పోచంపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. అయితే రాజశేఖర్ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో కనీసం అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా డబ్బులు లేకపోవడంతో ఏదో ఒక విధంగా అంత్యక్రియలను పూర్తి చేశారు. కనీసం నిత్యవసర సరుకులు లేకపోవడంతో కుటుంబం బిక్కుబిక్కుమంటుంది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత సహాయం అందించాల్సిందిగా కోరుతున్నారు 9553 600883 లేదా 9505536014 కు ఫోన్ పే గాని గూగుల్ పే గాని చేయాలని కోరుతున్నారు. మానవతా దృక్పథంతో సాయం చేయాల్సిందిగా కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లల పంపిణీ

**సూర్య రెంజల్**



మత్స్యకారులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాల ఆవరణలో రెంజల్ లోని మూడు చెరువులకు, నీలా లోని ఏడు చెరువులకు 3,36,660 చేప పిల్లలను మత్స్యకారులకు ప్రభుత్వ ఉచిత అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు కుల సంఘాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారి ప్రవీణ్, డైరెక్టర్ కుర్మ శీను, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, బోధన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్,ఇంద్రారెడ్డి, రవి, వెంకట్, సాయ గౌడ్,అనిల్, పురుకాన్, షబ్బీర్, శ సాయిలు, గంగపుత్ర సంఘం అధ్యక్షులు పాముల శంకర్, కార్యదర్శి పిల్లి రాజు, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య మోపాల్.**



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా, నిజామాబాద్ రూరల్ మల్లారం గ్రామములో కోటి మంది మహిళలకు కోటి చీరల పథకంలో భాగంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ మేడం, జిల్లా కాంగ్రెస్ డీసీసీడెలికెట్ మెంబర్ జవాజి రమేష్, మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు పోల శ్రీనివాస్ రెడ్డి, మండల సెక్రటరీ కొండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల నెహ్రూ మహిళా సంఘాల నాయకురాళ్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయద్దు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని రామారెడ్డి రహదారి, వైష్ణవి ఆసుపత్రి సమీపంలోని శానిటేషన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలం చారు ఈ సందర్భంగా ఆ ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్ మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించి చెత్త ఉండకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇంటింటి చెత్తను ప్రతీ రోజూ సేకరించా లని,ఎక్కడైనా చెత్త పేరుకు పోకుండా రోజువారీ పర్యవేక్షణ చేయాలని, ఆసుపత్రులు, రహదారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో శుభ్రత చర్యలు చేపట్టాలని,చెత్త సేకరణలో నిర్లక్ష్యం చేయకుండా పౌరుల ఆరోగ్యం, శుభ్రమైన పర్యావరణం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలంటూ, స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధన కోసం మున్సిపాలిటీ పూర్తి నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సైన్స్ ఫెయిర్ ప్రదర్శన

**సూర్య బాల్కొండ**



బోధన్ లోని విజయ మేరీ హైస్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్- 2025 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నెల్ (బి) కి చెందిన విద్యార్థులు అశ్విత్, శివసాయి లు రూపొందించిన "స్మార్ట్ ఊయల" ప్రదర్శన "అభివృద్ధి చెందుతున్న సాంకేతికత" అనే అంశంలో భాగంగా జూనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ప్రథమ బహుమతిని పొందడంతో పాటు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ అరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రామాలయ వేడుకలకు ఆహ్వానం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలో రామాలయ కమిటీ సభ్యులు పూర్వ సభ్యులు రామాలయ ఐదో వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీవో కాంగ్రెస్ నాయకులు ఉట్నూరు సుభాష్ ను ఆహ్వానించారు . ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఐదో వార్షికోత్సవం ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ జక్క నరసయ్య, క్యాషియర్ పోచంపల్లి మోహన్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన నీరడి సంజీవ్ అనారోగ్య రీత్యా చికిత్స తీసుకున్నాందున ఆయనకు 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును డిసిసిబి చైర్మన్ కుంటా రమేష్ రెడ్డి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, సహకార సంఘం డైరెక్టర్ రాజేందర్, బీసీ సెల్ అధ్యక్షులు రమణ ,జిల్లా జనరల్ సెక్రటరీ భూమారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ శతజయంతి ఉత్సవాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సమతా సైనిక్ దళ్ ఏర్పాటు చేసి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇది ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1925 నవంబర్ 25వ తేదీ నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ ఏర్పాటు చేసినారని అన్నారు. దినితో ఎస్ ఎస్ డి మహా చావు మీద చేసిన పోరాటం మరువలేనిది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్, ఉపాధ్యక్షులు గంగాధర్, వేల్పూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు చీరల పంపిణీ చేయాలి

## -మాజీ ఎంపీపీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రామారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న చీరల పంపిణీ పై మంగళవారం రోజున మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డితో కలిసి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది డ్వాక్రా మహిళలకు మాత్రమే చీరలు పంపిని చేయటం ఎంత వరకు సమంజసం డ్వాక్రా గ్రూప్ లో ఉన్న మహిళలు మాత్రమే మహిళల గ్రూప్ లో లేని వారు మహిళలు కాదా అని ప్రశ్నించటం జరిగినది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలయిన ఇప్పటివరకు బతుకమ్మ పండగకు ఒక్కసారి కూడా చీరల పంపిణీ చేయడం జరగలేదు మండలంలో 12 వేల మంది మహిళలు ఉండగా కేవలం 7500 చీరలు మాత్రమే మండలానికి రావడం జరిగింది సుమారు ఇంకా 40 శాతం చీరలు రావలసి ఉంది మండలంలో ప్రతి మహిళకు చీరలు ఇవ్వవలెనని లేనియెడల బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనారిటీలకు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రంజాన్ తోఫా ను మరియు క్రిస్టియన్స్ కు క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ కానుక కూడా ఇవ్వడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత మొసపూరితమైన హామీలు ఇచ్చి ఏ ఒక్కదానిని కూడా నెరవేర్చలేక పోతున్నది ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూ ఉంటది అని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నర్సారెడ్డి రైతు బంధు మాజీ జిల్లా డైరెక్టర్ రాజేందర్ మాజీ ఏఎంసి డైరెక్టర్ సిద్ద రాములు బాల్ దేవ్ అంజయ్య జంగం లింగం హన్మోళ్ల రాజయ్య ఇసైపేట బైరయ్య బాలమల్లు దుబ్బాక లక్ష్మణ్ కుశనుల్లా రాజు పాల్గొనడం జరిగినది.

# గొర్రెల కాపరి కుటుంబానికి ఆర్థిక సహాయం, మరియు వికలాంగులకు ట్రై ఎలక్ట్రికల్ సైకిల్ పంపిణీ

- సొంత నిధులతో చంద్రన్న భరోస
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**




మంగళవారం రోజున కామారెడ్డి మండల కేంద్రంలోని దేవునిపల్లిలో గొర్రెల కాపరి సుధాకర్ కుటుంబానికి 20000 ఆర్థిక సాయం చేసి ,వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు అలాగే వారి పిల్లలను చదివిపించడానికి సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ప్రేమలత వికలాంగురాలకు చంద్రన్న భరోసా ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ల పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,చిన్న మల్లారెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, హనుమాన్ల గంగయ్య, రాము కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి,చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత సాయిబాబా, శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, రవి పటేల్, రంగ రమేష్,నవీన్,యూత్ నాయకులు,ఆబిద్,ఇమ్రాన్,బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, శ్రీకాంత్, హైమద్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు అత్యంత సన్నిహితుడు షబ్బీర్ అలీ

## -టీపీసీసీ చీఫ్

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టిన ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గ సహచారులు కలిసికట్టుగా నిర్ణయాలను తీసుకుంటామని, అందులో మంత్రికి అత్యంత సన్నిహితుడు షబ్బీర్ అలీ సూచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటిస్తాడని, టీపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహకారంతో నియోజకవర్గంలోని కాకుండా ఉమ్మడి జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, దేశంలో ఎక్కడా లేని పథకాలను మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేస్తున్నారని, ప్రజలు ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను నమ్మవద్దని సూచించారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, అదనపు కలెక్టర్ విక్టర్, డిఆర్డిఎ పిడి సురేందర్, అదనపు పీడీ విజయలక్ష్మి, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు రాజమణి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు రేఖ సుదర్శన్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ**

పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తుండగా మారుతి నాగోరావు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు అని ఎస్సై శైలేందర్ అన్నారు. బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి మంగళవారం కోర్టు 4 రోజుల సాధారణ జైలు శిక్ష విధించిందని బాల్కొండ ఎస్సై శైలేందర్ మంగళవారం తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తుండగా మారుతి నాగోరావు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.అతనికి కు కౌన్సెలింగ్ నిర్వహించి మంగళవారం కోర్టులో హాజరు పరుచుగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి గట్టు గంగాధర్ 4 రోజుల సాధారణ జైలు శిక్ష విదించినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారికీ రూ.10 వేలు జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండు కూడా విదించే అవకాశం ఉంది కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఎస్సై శైలేందర్ పేర్కొన్నారు.

# జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు .కామారెడ్డి జిల్లా స్థాయి పూర్వ ప్రాథమిక బోధకుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జిల్లా కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 70 ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక విద్యను అధికారికంగా ప్రారంభించడం జరిగిందని ఈ పాఠశాలల్లో బోధకులు, ఆయాలను కూడా నియమించామని తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన పూర్వ ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి కోసం వాటిలో ఫర్నిచర్ క్రీడా పరికరాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలలో విద్యార్థులను ఆకర్షణీయంగా నిలిచే విధంగా రంగు రంగులతో గదులను పెయింటింగ్ వేయించడం జరుగుతుందని,నూతనంగా ఎంపికైన బోధకులు పూర్తిస్థాయి ఆసక్తితో విద్యార్థులను ఆటపాటలతో ఆడిస్తూ నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు తరగతి గదిలో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా జాయ్ ఫుల్ లర్నింగ్ క్లాస్ రూమ్ వాతావరణం ఉండాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం వరకు ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అకాడమీ అధికారి వేణుగోపాల్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి నాగవేందర్, రిసోర్స్ పర్సన్స్ నర్సింగ్ రావు,హరి ప్రసాద్, లింబాద్రి నవీన్ , ప్రశాంత్,భవాని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని దేవి దియేటర్ ప్రక్కన గల సార్వజనిక్ స్మశాన వాటికలో మంగళవారం గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని ఓ అనాధ శవానికి 1వ ఠాణా పోలీస్ సిబ్బంది అనుమతితో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సదాశివ,పురుషోత్తం రెడ్డి,నరేష్ రెడ్డి,1వ ఠాణా పోలీస్ సిబ్బంది రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించుకోవాలి

## -బోధన్ ఎసిపి శ్రీనివాస్

**సూర్య రెంజల్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం రెంజల్ మండలం లోని నీలా, కందకుర్తి గ్రామాలలో శాంతి కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలకు జరక్కుండా చూసుకో వాలన్నారు. మద్యం, డబ్బులు బానిసలు కాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శులు సాయిలు, నాగరాజు, అన్ని పార్టీల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**సూర్య రెంజల్**



మత్తు పదార్థాలకు యువత మరియు విద్యార్థులు దూరంగా ఉండాలని మండల వైద్యాధికారిని సహిస్త పిర్దోస్ ఉన్నారు. మంగళ వారం మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సీ బాలికల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులకు టొబాకో ఫ్రీ యూత్ కాంపెయిన్ రెండు రోజులుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ టొబాకో పదార్థాలు జర్ధ, గుట్కా, పన్ మసాలా,గంజాయి ,బీడీ, సిగరెట్ తీసుకోవడం ద్వారా అనారోగ్యానికి గురిఅవుతారు, ముఖ్యంగా క్యాన్సర్ బారిన పడుతారు, ఆర్థికంగా నష్టపోతారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యోగ, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిం చారు.విదార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమములో వైద్యదికారి వినయ్ కుమార్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపే రవీందర్, ప్రిన్సిపాల్ అర్షియ నజ్మా,హెల్త్ సూపర్ వైస్ మాలింబి, యోగ ఇన్స్ట్రక్టర్ స్వరూప,ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**సూర్య బీబీపేట**



మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ తేలు లక్ష్మీ, ఆమె భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 1989నుండి కాంగ్రెస్ పార్టీకి, షబ్బీర్ అలీ కి సన్నిహితునిగా ఉన్నానని, గత 5సంవత్సరాలుగా బీబీపేట్ సర్పంచిగా సేవలు అందించిన మాకు బిబిపేట్ మండల అధ్యక్షుడు, గ్రామ అధ్యక్షుడు, ఇతర సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి చెందిన, ప్రభుత్వ పథకాల కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అవమాననికి గురిచేస్తున్నారని అన్నారు. ఇటీవల ఇందిరమ్మ చీరల పంపిణీలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పార్టీల నేతలను, మాజీ ప్రజా ప్రతినిధులను కలుపుకొని కార్యక్రమం నిర్వహించాలని చెప్పినప్పటికీ బీబీపేట మండల నాయకులు అందుకు భిన్నంగా ప్రవర్తిస్తూ ఒంటెద్దు పోకడలు చేస్తున్నారని, వారి ప్రవర్తనకు మనస్తాపం చెంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు పంపించినట్లు తెలిపారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

**-సర్కారు తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు**

**- అట్టహాసంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ**

**సూర్య నిజామాబాద్, జిల్లా ప్రతినిధి:** మహిళా సాధికారత సాధనలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే మహోన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గుర్తు చేశారు. బోధన శాసనసభ నియోజకవర్గం పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు మంగళవారం బోధన్ పట్టణంలోని రోటరీ భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో వడ్డీ లేని రుణాల చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సెగ్మెంట్ పరిధిలోని 3703 సంఘాలకు వడ్డీ లేని రుణాల రూపేణా ప్రభుత్వం రూ. 4.28 కోట్ల నిధులను వారి ఖాతాలలో జమ చేసింది. ఈ మేరకు మహిళా సమాఖ్యకు కలెక్టర్ లాంచనంగా చెక్కును పంపిణీ చేశారు. నల్గొండ తరువాత రాష్ట్రంలో అత్యధికంగా నిజామాబాద్ జిల్లాకు వడ్డీ లేని రుణాల కింద ప్రభుత్వం 23.26 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఇతోధిక తోడ్పాటు గురించి ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సమాఖ్య ప్రతినిధులు ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు





ప్రకటించారు. బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. నాణ్యతతో కూడుకుని ఆకర్షణీయంగా ఉన్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తుండడం పట్ల హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రణాలికాబద్ధంగా ఆయా కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి ప్రతి మహిళా సభ్యురాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే అర్హులైన వారు వాటిని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ లక్ష్యం దిశగా ముందుకు సాగుతారని సూచించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం విరివిగా రుణాలు అందించడమే కాకుండా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, యూనిఫాంల స్టిచింగ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు వంటి వాటిని సైతం మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. కేవలం ఆర్థిక ప్రగతి మాత్రమే కాకుండా సామాజిక అభివృద్ధిని సైతం సాధించేలా మహిళలను చైతన్యవంతులను చేయాలని సంఘాల ప్రతినిధులకు పిలుపుని చ్చారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, స్వయం సహాయక సంఘాలలో కొత్త సభ్యులను విరివిగా చేర్చుకుని, వారు కూడా ప్రభుత్వ తోడ్పాటును పొందేలా చొరవ చూపాలని అన్నారు. సభ్యుల సంఖ్య పెరిగితే సమిష్టి తత్వంతో వ్యాపారాలను మరింతగా విస్తరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మండల సమాఖ్య సమావేశాలలో ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి విస్తృత చర్చ జరపాలన్నారు. మహిళల గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసేలా ప్రభుత్వం 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను మహిళల పేరిట మంజూరు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు ఇంటి నిర్మాణం కోసం రుణాలను కూడా అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 67కోట్ల రుణాలు అందజేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసిల్దార్ విఠల్, ఐ.కే.పీ డీపీఎం రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లో ప్రవేట్ వ్యక్తులు చాప పిల్లలను వదలడానికి నిషేధం

**- మత్స్య శాఖ అధికారి డోలిసింగ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ రిజర్వాయర్లో నాదికారికంగా ప్రవేటు వ్యక్తులు చాప రొయ్యలు పిల్లలను వదలడం పై నిషేధం విధిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అయినప్పటికీ ప్రైవేటు వ్యక్తులు చాప రొయ్య పిల్లలను వదలపై ప్రత్యేక నిషేధం తెలియజేస్తూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరానికి గాను కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ రిజర్వాయర్లో 100% ప్రభుత్వ గ్రాండ్ తో ఉచితంగా చేప మరియు రొయ్య పిల్లలను వదిలే కార్యక్రమాన్ని త్వరలో చేపడుతుందని ఈ సందర్భంగా సాధారణ ప్రజలు మరియు మత్స్యకారులు తెలియజేయునది ఏమనగా ప్రవేట్ వ్యక్తులకు అనుమతి లేదు నిజాంసాగర్ రిజర్వాయర్ లోని సంపదపై పూర్తి హక్కులు ప్రభుత్వానికి ఉన్నాయన్నారు కావున ఇటువంటి ప్రైవేట్ వ్యక్తులు ప్రైవేటు ఏజెన్సీల లేదా అనాధికారిక సంఘాలు ఈ రిజర్వాయర్లు సొంతంగా చేప లేదా రొయ్య పిల్లలను వదలడం పూర్తిగా నిషేధించబడింది. చట్టపరమైన చర్యలు ఎవరైనా ఈ నిబంధనలకు అతిక్రమించి అనధికారికంగా పిల్లలను వదిలితే వారిపై మత్స్యశాఖ చట్టం మరియు నిబంధన ప్రకారం కఠిన చర్యలు కేసులు జరిమానాలు తీసుకోబడతాయని మత్స్యశాఖ అధికారి డోలు శీఫ్ అన్నారు అధికారిక స్టాకింగ్ మాత్రమే కేవలం కామారెడ్డి జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ద్వారా మాత్రమే అధికారికంగా సీడ్ స్టాకింగ్ నిర్వహించబడుతుంది మత్స్యకారులు విజ్ఞప్తి దయచేసి అనవసరంగా ప్రైవేటు సీడ్ వేసి యాక్ట్ ఆర్థికంగా నష్టపోవడం మరియు చట్టపరమైన ఇబ్బందులకు పాలవ్వదు. ప్రభుత్వ కార్యక్రమానికి మత్స్యకారులు సహకరించి ఈ విషయాన్ని మీ తోటి మత్స్యకారులకు కూడా తెలియజేయాలని మరిన్ని వివరాలకు జిల్లా మత్స్యశాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు.

## స్వాగత తోరణం ప్రారంభోత్సవం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దేవాలయానికి స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేయడానికి తన సొంత డబ్బు డిసిసిబి చైర్మన్ కుంటా రమేష్ రెడ్డి విరాళంగా ఇచ్చారు . ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్వాగత తోరణం పూర్తయిన సందర్భంగా ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి స్వాగత తోరణాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్దమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఆయనకు ఉండాలని పెద్దమ్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి, గౌరవ నరేందర్, రమణ, ఆలయ కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రత్యేక పూజలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వేల్పూర్ ఎస్సై సంజీవ్ కు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగ వచ్చిన ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎస్సై సంజీవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయ విశిష్టత ఆయనకు వివరించారు. అనంతరం ఆలయం వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జంగిలి శేఖర్, జంగిలి సంజీవ్, గోజూరు రమేష్, జంగిడి లింబాద్రి, జంగిలి ముత్తెన్న, నారాయణపేట రమేష్ ,వెల్కటూర్ రాజేశ్వర్, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపిస్ట్ నవీన్ సాయి ఆధ్వర్యంలో మానసిక విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ వల్ల మానసిక విద్యార్థులలో ఉల్లాసం కనిపిస్తుందని, ప్రతి మంగళవారం, గురువారం ఫిజియోథెరపీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఐఆర్పి మహేందర్, ఆఫీస్ సబార్డినేట్ చంద్రశేఖర్, మల్లేషం,కేర్ గివ్ వాలంటరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

**సూర్య- బిక్కనూర్**



వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ఇంచార్జ్ జిల్లా ఉపవైద్యాధికారి విజయ మహాలక్ష్మి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి బిపి షుగర్ పరీక్షలను చేయాలని, అవసరమున్నవారికి మందులను అందించాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో కలిసికట్టుగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దివ్య, హరిత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు
## ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపిక

**సూర్య బాల్కొండ**



ఆదర్శ పాఠశాల బాల్కొండ లో చదువుతున్న జి. హర్షిత్ 9వ తరగతి విద్యార్థి,అండర్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ముతేన్న పెద్దపల్లి జిల్లా లో జరిగే పోటీలలో పాల్గొటరాని తెలిపారు విద్యార్థినీ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం గణేష్, సుకుమార్ విజయలక్ష్మి, శ్రావణి, శ్రీనివాస్, శ్రీకాంత్ రవి అభినందించారు.

## మహా కుంభాభిషేకానికి ఆహ్వానం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో కొలువైయున్న అయ్యప్ప స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బుద్ద సంజీవ్ రెడ్డి తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 29, 30 తేదీలతోపాటు డిసెంబర్ 1వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య పరమహంస హంపి విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి కరకములచే శ్రీ వేద పండితుల ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాటు చేయాలని నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్థానిక ఎస్సై తిరుపతి లను మంగళవారం కోరగా అందుకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, శ్రీనివాస్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.